పదోన్నతులపై మంత్రులకు వినతి

మంత్రి జూపల్లితో మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

వనపర్తి టౌన్, జూలై 12: ప్రభుత్వ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని శుక్రవారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులను ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. ఈ సందర్భంగా తెలంగాణ పీఆర్టీయూ, ఎస్టీయూ, డీటీఎఫ్, తపస్ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ఇటీవల ప్ర భుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఈ ప్రక్రియలో భాగంగా కొంతమంది ఉపాధ్యాయులు రెండు సబ్జెక్టులలో పదోన్నతులు రాగా ఒ కే సబ్జెక్టులో చేరారని, మిగిలిన ఎస్ఏ పోస్టుల్లో పదోన్నతులు ఇచ్చిన ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. రా ష్ట్రవ్యాప్తంగా 1500పోస్టులు ఖాళీగా మిగిపోయాయని, వనపర్తి జిల్లాలో కొన్ని పాఠశాలల్లో ఒకరే ఉపాధ్యాయులు ఉన్నారని, చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, ఉన్నత విద్య సజావుగా సాగేందుకు ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించాలని మంత్రులను కోరారు. విద్యాశాఖ కార్యదర్శితో చర్చించాక నిర్ణయాన్ని వెల్లడిస్తామని మంత్రులు చెప్పినట్లు వారు చెప్పారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వేర్వేరుగా అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ నేతలు మహిపాల్‌రెడ్డి, ఎస్టీయూ నాయకులు శ్రీనివాసరావు, యూటీఎఫ్ నాయకులు లక్ష్మణ్‌గౌడ్, తపస్ నాయకులు అమరేందర్‌రెడ్డి, డీటీఎఫ్ నాయకులు యోసేపు ఉన్నారు.

సంక్షేమ హాస్టళ్లను సందర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

జిల్లా కేం ద్రంలోని సాంఘిక సంక్షేమ, గిరిజన, గురుకుల వసతి గృహాలను ఎం పీ మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి పరిశీలించారు. హాస్టల్‌లోని సౌకర్యాలను జిల్లా సంక్షేమ అధికారులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల తరగతి గదులను, గురుకుల హాస్టల్‌లో నిర్వహిస్తున్న బాలికల క్రికెట్ కోచింగ్‌ను పరిశీలించారు. క్రికెట్ క్రీడాకారిణీలను పరిచయం చేసుకొని వారితో కలిసి ఎంపీ, ఎమ్మెల్యే క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారిణి నుశిత, గిరిజన సంక్షేమాధికారి, ప్రజాప్రతినిధులు చీర్ల సత్యం, విష్ణువర్ధన్‌రెడ్డి, సతీష్‌కుమార్, అధికారులు ఉన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

గద్వాల, జూలై 12 : పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు సీఎం సహాయనిధికి నుంచి మంజూరైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, నాయకులు ప్రతాప్‌గౌడ్, రమేశ్‌నాయుడు, గడ్డంకృష్ణారెడ్డి, గోపిరెడ్డి, అశోక్‌రెడ్డి, రాధా కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, గోపాల్, చిన్నయ్య, నీలేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, మన్యంస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ

గద్వాల టౌన్, జూలై 12 : కెనరా బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారి మాట్లాడుతూ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్య క్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా బస్సు సౌకర్యం లేని దూర ప్రాంతాల నుంచి చదువుకునే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం కెనరా బ్యాంక్ విద్యా జీవన స్కీం కోసం విద్యార్థుల వివరాలు సేకరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రవి, ప్రవీణ్, అభిమన్యులతో పాటు ప్రధానోపాధ్యాయుడు జహీరుద్దీన్ పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు పంపిణీ

వనపర్తి టౌన్, జూలై 12: జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం అవోపా ఆధ్వర్యంలో ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినట్లు అవోపా పట్టణ అధ్యక్షుడు కలకొండ శ్రీనివాసులు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల నుంచి అవోపా ఆధ్వర్యంలో మెరిట్ వచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, ఉచితంగా బ్యాగులు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంబు వెంకటరమణ, కటకం శ్రీధర్, లగిశెట్టి శ్రీనివాసులు, వాసు, భాస్కర్, శివ, పరమేశ్, సురేశ్‌బాబు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ల తనిఖీ

వనపర్తి,జూలై 12: జిల్లాకేంద్రంలోని పలు స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్యాధికారులతో కలిసి రాష్ట్ర స్థాయి వైద్యబృందం డాక్టర్ మాధవి, ప్రొఫెసర్ భాస్కర్‌నాయక్ తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ స్కానింగ్ సెంటర్, సుధా నర్సింగ్ హోమ్‌లోని మానిక స్కానింగ్ సెంటర్, సృష్టి నర్సింగ్ హోమ్‌లను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ప్రోగ్రాం అధికారి మంజుల, జిల్లా మాస్ మీడియా అధికారి చంద్రయ్య, జిల్లా డేటా మేనేజర్ వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కాల్వను పూడ్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

పాన్‌గల్,జూలై 12 : కేఎల్ఐ డిస్ట్రిబ్యూటర్-1 కాల్వను అక్రమంగా పూడ్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తెల్లరాళ్లపల్లి తండావాసులు నీటిపారుదల శాఖ జిల్లా అధికారి సత్యశీలారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతులు బాబూనాయక్, రవినాయక్, రాములు నాయక్ మాట్లాడుతూ ఐదు రోజుల కిందట తెల్లరాళ్లపల్లి గ్రామానికి చెందిన రాముడు జేసీబీ సాయంతో కాల్వను పూడ్చి వేశారని, దీంతో రైతులకు నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు. గతంలో రైతు రాముడు భూనష్టపరిహారం కూడా పొందారని వినతిపత్రంలో తెలిపారు. కార్యక్రమంలో గిరిజన రైతులు తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గద్వాల,జూలై12: మత్తు పదార్థాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషిచేయాలని, ఉన్నతపాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించి సంబంధితశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ఉన్నతపాఠశాలలు,కళాశాలల్లో డ్రగ్స్ నివారణకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న విద్య, పోలీస్, ఎక్సైజ్, వెల్ఫేర్, వ్యవసాయశాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రత్యేకంగా రైల్వే, బస్ స్టేషన్‌లో గట్టి నిఘా ఉంచాలని పోలీస్ ఇతర అధికారులకు ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు అరుణ్‌కుమార్, వెంకట లక్ష్మి, సుధారాణి, రాజు, ఎస్తేరు రాణి, నర్సింహులు, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

డ్రై డే సందర్భంగా 8వ వార్డులో నిల్వ నీటిని తొలగిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కొత్తకోట, జూలై12 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు. పట్టణంలోని 8వవార్డులో ప్రస్తుత వానకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిసనర్ సూర్యనారాయణ, కౌన్సిలర్ నాగన్నసాగర్, ఖాజమైనుద్దీన్, మిషేక్, వహీద్, అంగన్‌వాడీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతివార్డులో డ్రైడే

ఆత్మకూరు, జూలై 12: వారం వారం ప్రతివార్డులో డ్రైడే నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 5వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రతినిధులు, సిబ్బంది వార్డులో పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల అపరిశుభ్రతతోనే దోమలు వృద్ధి చెందుతాయని, వాటిని నియంత్రించడానికి పరిశుభ్రంగా ఉండాలని వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు కౌన్సిలర్ పోషన్న, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిల్వనీటితో అంటువ్యాధుల వ్యాప్తి

అమరచింత, జూలై 12: ప్రజలు పరిసరాల పరిశ్రుభతతో పాటు ఇండ్లు, ఇంట్లోని పాత వస్తువుల్లో నిల్వనీరు లేకుండా జాగ్రతగా ఉంచుకోవాలని, లేకపోతే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ నూరుల్ నదీబ్ పేర్కొన్నారు. పట్టణంలోని నాలుగో వార్డులో నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ సింధూతో కలిసి శుక్రవారం వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించి సిబ్బందితో డ్రైనేజీల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కృష్ణయ్య, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత

అయిజ, జూలై 12 : వానకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని వార్డుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దేవన్న పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 4,15,16 వార్డుల్లో ఆయన పర్యటించి వార్డు ప్రజలతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఆత్మకూరులో పారిశుధ్య తొలగింపును పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్

పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. . కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగమ్మ, రాణెమ్మ, ఏఈ గోపాల్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్,జూలై12: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ హరినాథ్‌రెడ్డి అన్నారు. ప్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మాందాపూర్, కేతేపల్లి గ్రామాలను సందర్శించి మురికినీటిని, నిల్వనీటిని పరిశీలించారు. నీటి తొట్లలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగీ వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శ్రీలక్ష్మి, రాంచందర్, చిన్న మ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

గద్వాల అర్బన్, జూలై 12 : ఆలయంలో చోరీకి పాల్పడి హుండీలోని నగదును గుర్తు తెలియని దుండగులు కాజేసిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని వీరభద్ర స్వామి ఆలయంలోని గర్భగుడిలోకి గుర్తుతెలియని దుండగులు చొరబడి హుండీలోని నగదు, అమ్మవారి మెడలోని మంగళ సూత్రం, వెండి వస్తువులను అపహరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దుండగుల కదలికలపై దృష్టి సారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

గద్వాల అర్బన్, జూలై 12 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకులు రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడునెలలు కావొస్తున్న నేటికీ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని విమర్శించారు. రైతు బంధు, రైతు రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ముందుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు . రైతు సదస్సుల పేరుతో కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు దేవదాసు, రాజు, పరంజ్యోతి, నర్సింహ, మద్దిలేటి, నర్మద ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ చోరీ

ఉండవెల్లి, జూలై 12 : ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్ చోరీ చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం పంచలింగాల గ్రామానికి చెందిన రైతు సొలామాన్‌కు పుల్లూరు గ్రామశివారులో పొలం ఉన్నది. పొలం వద్ద బోరు కోసం ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌ఫా ర్మర్‌లోని 150లీటర్ల ఆయిల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యం

అయిజ, జూలై 12 : దేశంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని వయోజన విద్య ప్రాజెక్టు అధికారి అనిత పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఆడిటోరియంలో నవభారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా ఇంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ మందుకు రావాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ రాములు, అధ్యాపకులు పాల్గొన్నారు.

15న వాల్మీకిప్రజాప్రతినిధులకు సన్మానం

వడ్డేపల్లి, జూలై 12 : అలంపూర్ చౌరస్తాలో ఈనెల 15వ తేదీన వాల్మీకి ప్రజాప్రతినిధులకు వాల్మీకి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ జెడ్పీటీసీ క్యాతూరు మద్దిలేటి ఆధ్వర్యంలో సన్మానం ఉంటుందని నియోజకవర్గప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 9గంటలకు కార్యక్రమం ఉంటుందని నియోజకవర్గంలోని వాల్మీకులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, రాయదర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మద్దిలేటి, నీలి శ్రీను, బీచుపల్లి, మధు, శ్రీనివాసులు, రామనాయకుడు, పరుశ, హుస్సేన్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న పల్లయ్య

గద్వాల, జూలై 12 : నిరుద్యోగులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని పీజీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన నిరుద్యోగుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసిన నిరుద్యోగులపై లాఠీచార్జి జరిపించిన సీఎం తక్షణమే నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోసపూరిత కాంగ్రెస్ ఆనాడు నిరుద్యోగులను రెచ్చగొట్టి ప్రభుత్వంలోకి వచ్చిందని అదే రేవంత్‌రెడ్డి ఇప్పుడు నిరుద్యోగులపై ఉక్కు పాదం మోపడం సిగ్గుచేటన్నారు. మెగా డీఎస్సీ ఏమైందని, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఎక్కడని, ప్రతి విద్యార్థికి ఐదులక్షల భరోసా కార్డు ఎక్కడని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా గాలిక వదిలేసి ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ ఢిల్లీ చుట్టూ ఇప్పటికే 17సార్లు చక్కర్లు కొట్టడం యావత్ తెలంగాణ రాష్ట్రం చీదరించుకుంటుందన్నారు. నిరుద్యోగులు అడుగుతున్నట్టువంటి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని లేక పోతే ప్రజలు,నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో నిరుద్యోగులు చిన్న, పర శురాముడు, నరేశ్, విజయ్, రమేశ్, సందేశ్, సాయిరాం, ఓంకార్, నవీన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

క్రైమ్‌రేటు తగ్గించాలి

- ఎస్పీ శ్రీనివాసరావు

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 12 : సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులను త్వరగా ఛేదించాలని ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇటిక్యాల పీఎస్‌ను శుక్రవారం ఎస్పీ సందర్శించి స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని,100డయల్ కాల్స్‌కు తక్షణమే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉం చాలని, ఆవరణలో అధికసంఖ్యలో మొక్కలు నాటాలని సూచించారు.

పీఎస్ ఆవరణాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

కేసు అయిన వెంటనే ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్, ఏఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

డ్రైవర్‌కు 6 నెలల జైలు శిక్ష

- యజమానికి రూ.1,500 జరిమానా
- తీర్పును వెల్లడించిన జడ్జి వెంకట హైమ పూజిత

గద్వాల అర్బన్,జూలై 12 : బైక్‌పై వెళ్తున్న వారిని ట్రాక్టర్‌తో ఢీకొని వ్యక్తి మృతికి కారణమైన డ్రైవర్‌కు 6నెలల జైలు శిక్ష, యజమానికి రూ.1,500 జరిమానా విధిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టులో జడ్జి వెంకట హైమ పూజిత తీర్పును వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం మే,10వ తేదీ 2019ఏడాదిలో మల్దకల్ మండలంలోని తాటికుంట గ్రామానికి చెందిన పుట్ట ఉదయ్‌కుమార్ (16), అతని మిత్రులు కాశపోగు ఇజ్రాయిల్ , చిన్న ఇజ్రాయిల్‌పాలం వద్దకు బైక్‌పై వెళ్తున్న క్రమంలో మాన్‌దొడ్డి గ్రామానికి చెందిన ఓట్రాక్టర్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉదయ్‌కుమార్ తలకు తీవ్ర గాయమై మృతి చెందాడు. అతడి మిత్రులు గాయాలతో బయటపడ్డారు. ఉదయ్‌కుమార్ తండ్రి స్వామిదాస్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఓబుల్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేసి ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై చార్జిషీట్‌ను తయారు చేసి కోర్టులో సమర్పించారు. శుక్రవారం ఇరువర్గాల వాదన అనంతరం ఏ1 వెంకటేశ్‌కు 6 నెలల జైలు శిక్ష, ఏ2 రంగా రెడ్డికి రూ.1,500 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన ఏఎస్సీ గుణశేఖర్, డీఎస్సీ సత్యనారాయణ, సీఐ భీంకుమార్, మల్దకల్ ఎస్సై సురేశ్ గౌడ్, అప్పటి ఎస్సై ఓబుల్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ రాందాస్, పీపీ భవానీలను ఎస్పీ తోట శ్రీనివాసరావు అభినందించారు.

అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలి

గద్వాల రూరల్, జూలై 12 : గ్రామీణ ప్రాంత అవిష్కరణలకు సాధికారిత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీడీవో చెన్నయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాల్‌లో ఇంటింటా ఇన్నోవేటర్ 2024 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు వారిలోని అద్భుతమైన ఆలోచనలు, ప్రాజెక్టులను సమర్పించే విధంగా ఈకార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను 9542746728 ఆగస్టు 3వ తేదీలోగా వాటాప్స్ ద్వారా పంపించాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ ఐసీ జిల్లా ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ జగదీశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

కొత్తకోట, జూలై 12 : కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ ద్వారా ప్రతి ఏడాది 1వ తరగతి నుంచి పీజీ కోర్సులు అభ్యసించే బీడీ కార్మికుల పిల్లల ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని బీడీ కార్మిక వైద్యాధికారి సుధాకిరణ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రీ మెట్రిక్ కేటగిరిలో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు ఆగస్టు 31 తేదీలోగా, పోస్టు మెట్రిక్‌లో 11వ తరగతి నుంచి పైబడిన కోర్సులో అభ్యసించే విద్యార్థులు దరఖాస్తులను అక్టోబర్ 31 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం www.scholarships.gov.in లేదా హెల్ప్‌లైన్ నెంబర్ 0120-6619540ను సంప్రదించాలన్నారు.

రైతుల భరోసా సమావేశం కాదు .. కాంగ్రెస్ సమావేశమే

కొత్తకోట, జూలై12 : జిల్లా కేంద్రంలో రైతు భరోసా సమావేశం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే పరిమితమైందని మాజీ జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం రైతు భరోసా సమావేశం నిర్వహించగా వారి కార్యకర్తలు జై కాంగ్రెస్ జై సోనియాగాంధీ అంటూ నినాదాలు చేశారే తప్పా రైతుల కోసం నిర్వహించిన సమావేశం కాదన్నారు. ఈ సమావేశానికి ఇతర పార్టీ నాయకులను అనుమతించలేదని, వినతిపత్రం ఇవ్వడానికి కూడా పోలీసులు అడ్డుకున్నారన్నారు.

అభ్రిపాయ సేకరణంటూ కాలయాపన

అమరచింత, జూలై 12 : వానకాలం సాగులో ఇప్పటికే రైతులు విత్తనాలు విత్తుకోవడం, వరి నాట్లు వేసుకోవడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి సాయంగా రైతు భరోసాను వెంటనే అందించాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు వెంకటేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని కొంకనోనిపల్లి గ్రామంలో శుక్రవారం కౌలు రైతుల సర్వే నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు వందల రోజులు దాటినా రైతు భరోసా ఇవ్వకుండా అభిప్రాయాల సేకరణ పేరుతో కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాలయాపన కోసమే సమీక్షలు

పాన్‌గల్, జూలై 12 : తెలంగాణ ప్రభుత్వం రైతుభరోసా నిధులను త్వరగా రైతులకు అందించకుండా కాలయాపన చేస్తూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని మాజీ ఎంపీటీసీ కరు ణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్9న సోనియాగాంధీ పుట్టిన రోజున రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారని ఆరోపించారు. సకాలంలో పెట్టుబడి సాయం అందించకపోవడమే కాకుండా రైతుల అభిప్రాయ సేకరణ అంటూ రోజుకో జిల్లాను తిరుగుతూ సమయాన్ని వృథా చేస్తున్నారని తెలిపారు. వానకాలం సీజన్‌కు రావలసిన రైతు భరోసా డబ్బులు అందపోవడంతో చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

అరెస్టులపై ఉన్న శ్రద్ధ సమస్యలపై లేదు

అమరచింత, జూలై 12: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్న వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుస్తు అరెస్టులు చేయిస్తుందని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థుల ఉద్యమాలను అణిచివేయడంపై ఉన్న శ్రద్ధ సమస్యలను పరిష్కరించడంలో చూపడం లేదని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికుమార్ పేర్కొన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని శుక్రవారం జిల్లా కేంద్రానికి వస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న ఏబీవీపీ నాయకులను అమరచింత పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్త